NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2016

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER I

Time: 2 hours 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 12 pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2016

**SECTION A**

1. వ భాగము

గ్రహించుట

క్రింది ఇచ్చిన కథను చదివి అర్థంగ్రహించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి:

# సింహము - చిట్టెలుక

అది ఒక కొండ. ఆ కొండలో ఒక గుహ. ఆ గుహలో ఒక సింహము నిద్రించుచుండెను. ఆ సమయమున ఒక చిట్టెలుక దానిమీదనుండి అటు ఇటు పరుగెత్తుచుండెను. అంతలో సింహమునకు మెలకువ వచ్చెను.


వెంటనే అది తన నిద్రను చెడగొట్టిన ఆ చిట్టెలుకను పట్టుకొని చంపబోయెను.

అందుకు ఎలుక గడగడ వణకుచు "మృగరాజా! తెలియక తప్పు చేసితిని. నా తప్పు మన్నించి నన్ను రక్షింపుము. నేను చిన్నజంతువునే అయినను నీకు ఎప్పుడైన సాయపడగలను. కాదని నన్ను చంపినను నీకు పొట్ట నిండదుకదా?" అని ఎంతో దీనముగా ప్రార్థించెను.

ఎలుకమాటలకు మృగరాజు నవ్వుచు "ఏమీ? నీవు నాకు సాయపడగలవా? ఎంతమాట? కానిమ్ము. నీవు చేయు సాయము ఏమిటో చూచెదను. పొమ్ము" అని దానిని వదలిపెట్టెను.

IEB Copyright © 2016

తరువాత కొంతకాలము జరిగినది. ఒకనాడు ఒక వేటకాడు ఆ గుహదగ్గఱకు వచ్చి మృగరాజును పట్టు కొనుటకై వలపన్నెను. ఆ సంగతి తెలియక సింహము గుహనుండి బయటికి వచ్చి ఆ వలలో చిక్కుకొనెను.



ఆ బంధములనుండి తప్పించుకొనలేక అది దిక్కులు మాఱుమ్రోగునట్లు పెద్దగా గర్జించెను.

ఆ గర్జనమును విని ఎలుక అచ్చటికి పరుగు పరుగున వచ్చెను. వచ్చి వలలో చిక్కుకొనిఉన్న సింహమును చూచెను. వెంటనే అది వాడియైన తనపండ్లతో ఆ ఉచ్చుత్రాళ్ళను తెగకొఱికి సింహమును విడిపించెను. అల్పజంతువు అయినను ఎలుక తనకు చేసిన సాయమునకు సింహము చాల మెచ్చుకొనెను.

అల్పులుకూడ ఒకప్పుడు గొప్పవారికి సాయపడుదురు.

[ ఆంధ్ర భారతి - 6 ]

## ప్రశ్నలు

1.1 ఈ క్రింది మాటలకు తగిన అర్థములు వ్రాయండి :

1.1.1 మృగరాజు (2)

1.1.2 దీనముగా (2)

1.1.3 భంధము (2)

1.1.4 అల్పజంతువు (2)

1.1.5 తగుల్కోను (2)

1.1.6 వాడి (2)

1.1.7 అల్పులు (2)

1.1.8 గుహా (2)

1.1.9 చిన్నజంతువు (2)

1.2 ఈ కథనుంచి పది (10) నామవాచకములు వ్రాయండి : (10 × 1 = 10)

1.3 ఈ ప్రకరణమునుంచి ఈ ఇచ్చిన నాలుగు (4) క్రియా-పదములుకి ఆంగ్ల బాషలోనికి అర్థాలు వ్రాయండి :

1.3.1 మెచ్చుకో (2)

1.3.2 విడిపించు (2)

1.3.3 గర్జించెను (2)

1.3.4 వదలిపెట్టు (2)

IEB Copyright © 2016

1.4 క్రింది ఇచ్చిన నామవాచకములుకి బహువచనములు ఇవ్వండి :

1.4.1 కొండ (1)

1.4.2 సింహము (1)

1.4.3 చెట్టు (1)

1.4.4 ఎలుక (1)

1.4.5 జంతువు (1)

1.4.6 గుహ (1)

1.5 జవాబులు వ్రాయండి :

1.5.1 సింహము ఎలుకను ఎందుకు చంపబోయెను ? (2)

1.5.2 ఎలుక ఏమని ప్రార్థించెను ? (2)

1.5.3 ఎలుక మాటలకు సింహము ఏమనెను ? (2)

1.5.4 సింహమునకు కలిగిన ఆపద ఎట్టిది ? (2)

1.5.5 ఎలుక సింహమును ఎట్లు రక్షించెను ? (2)

1.5.6 ఈ కథపేరు ఏమిటి ? (2)

1.5.7 ఈ కథవలన ఏమి నేర్చుకొందువు ? (3)

1.5.8 ఈ కథనుంచి "గడగడ వణకుట" మాటలు మీ సొంత మాటలలో వ్రాయండి (3)

**60 marks**

## SECTION B

2. వ భాగము

ఈ క్రింది ఇచ్చిన పాఠము చదివి దాని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

# మా కు టు ం బ ము

ఇది మా గృహము. మా అమ్మ, నాన్న మాగృహమునకు పెద్దలు. మేము వారిమాట జవదాటము. వారిని పూజింతుము. వారు మమ్ములను గారాబముతో పెంచెదరు.

మా నాన్న ఒక రైతు. పెద్దచదువులు చదివెను. కాని ఉద్యోగమునకు ఆశపడలేదు. భూమిని సాగుచేయుచు

అన్నిరకముల పంటలు పండించుచుండును. 'కోటివిద్యలైనను కొంద్రకు లోకువ' అని ఆయన చెప్పుచుండును.

మాకు ఒక పాడిఆవు, రెండు పాడిగేదెలు కలవు. మాకు పాలుపెరుగుల కొఱతగాని, తిండిగింజలకొఱతగాని ఎప్పుడును లేదు. ఇతరులకు ఇంత పెట్టగలము; మేము కడుపార తినగలము. మా ఇల్లు పాడిపంటలతో కళకళలాడుచుండును.

మా అవ్వ పాలు పితుకుట, పెరుగు చిలుకుట మొదలగు పనులు చేయును. మా అమ్మ వంటపనులు చేయును. అన్నిపనులు ముగిసినతరువాత తీరికచేసికొని ప్రతిదినము మా అవ్వ, అమ్మ కొంతసేపు రాట్నముమీద నూలు వడుకుదురు. "కదురాడినన్నాళ్లు కఱవులే ఉండవు"

IEB Copyright © 2016

అని మా అమ్మ పాట పాడుచుండును. మాకు కావలసిన అన్నిగుడ్డలు ఈ వడికిన నూలుతో తయారగును.

మా ఆరోగ్యమును గురించి, మా పోషణమును గురించి మా నాన్నకంటె మా అమ్మయే ఎక్కువ శ్రద్ధ చూపును. వేళకు నీళ్ళు పోసి, తల దువ్వి, అన్నముపెట్టి, మంచిదుస్తులు తొడిగి మమ్ము బడికి పంపును. మాకు ఏమాత్రము నొప్పికలిగినను తనకు కలిగినట్లుగా ఎంతో బాధపడును. మా అమ్మకు మా మీద కొండంత ప్రేమ. అట్టి తల్లిఋణమును ఎన్నటికిని తీర్చుకొనలేము.

నాకు ఇద్దఱు అన్నలు, ఒకచెల్లెలు, ఒకచిట్టితమ్ముడు కలరు. ఇద్దఱు అన్నయ్యలు ఉన్నత పాఠశాలలో చదువు చున్నారు. నేను, చెల్లెలు ప్రాథమిక పాఠశాలలో చదువు చున్నాము. మేము బడినుండి వచ్చినతరువాత కొంతసేపు చిట్టితమ్మునితో ఆడుకొందుము. ఇంటి పనులలో మా అమ్మకు సాయము చేయుచుందుము. సెలవు దినములలో మా నాన్నతో కలిసి పొలమునకు పోయి పనిచేయుదుము.

మా ఇల్లు నిత్యకల్యాణము – పచ్చతోరణముగా ఉండును.

[తెలుగు వాచకము - 6]

2.1 ఈ క్రింది మాటలకు తగిన అర్థములు వ్రాయండి :

2.1.1 జవదాటుము (2)

2.1.2 కొండ్ర (2)

2.1.3 బాగు + ఓగులు (2)

2.1.4 నిత్యము (2)

2.1.5 కల్యాణము (2)

2.2 ఈ ఇచ్చిన ప్రశ్నలుకి జవాబులు వ్రాయండి :

2.2.1 తండ్రి ఎటువంటివాడు ? (2)

2.2.2 అవ్వ ప్రతిదినము చేయు పనులు ఏమి ? (2)

2.2.3 అమ్మ ప్రతిదినము చేయు పనులు ఏమి ? (2)

2.2.4 తల్లి ఋణమును ఎందుకు తీర్పలేము ? (2)

2.2.5 బడినుండి వచ్చినతరువాత ఏమి చేయుదురు? (2)

**[20]**

IEB Copyright © 2016

## 3. POEMS

పద్యములు

3.1 ఈ క్రింది పద్యములు పూరించండి :


కనకపు సింహాసనమున
శునకము గూ **(3.1.1)** బెట్టి శుభలగ్నమునం (2)
దొనరగ పట్టము **(3.1.2)** (2)
వెనుకటి గుణ మేల మాను **(3.1.3)** సుమతీ ! (2)

కొఱగాని కొడుకు పుట్టిన
కొఱగామియెకాదు తండ్రి **(3.1.4)** చెఱచున్ (2)
చెఱకుతుద వెన్ను పుట్టిన
**(3.1.5)** తీ పెల్ల చెఱచు సిద్ధము సుమతీ ! (2)

3.2 ఆవు - పులి

ఆవులు ఎన్నో - అడవికి పోయి
హాయిగ పచ్చిక మేయుచుండగా
దాపున పొదలో - దాగిన ఒక పులి
ఆ పసుల మీదికి - అఱచుచు వచ్చె.

వచ్చిన పులి గని - పశువు లన్నియు
చెచ్చెర పరుగిడె - హెచ్చు భీతితో
పరుగిడజాలని - బక్కా వొక్కటి
గడగడ వణకుచు - కదలకుండెను.



ఆ ముసలావును - అమితాగ్రహమున
శార్దూలము మఱి - చంపబోవగా
అణుమాత్రంబును - అధైర్యపడక
ఆ గో విట్లనె - ఆ పులితోడ.
ఓ పులిరాజా ! - ఓపిక పట్టుము
ఇపుడే చంపక - ఇంటి కంపుము
ఇంటి కేగి నా - చంటిబిడ్డకును
పాలు కుడిపి నే - పరుగున వత్తు.

IEB Copyright © 2016

అబద్ధ మాడను - అనుమానింపకు
దేవుని సాక్షిగ - తెల్పుచుంటిని
విశ్వసించి నను - విడిచిపెట్టుము
బిడ్డతోడు! నే - వెంటనె వత్తు.

ఆవు మాటలను - అనుమానించియు
కల్లనిజంబులు - కనుగొందమని
కాదని పల్కక - కనికర ముబ్బగ
పులి ఆ గోవును - పొమ్మని విడిచె.

ఆ గో వప్పుడు - అంబా యనుచును
తడబడు నడకల - తల్లడిల్లుచును
ఇంటి కేగి తన - చంటిబిడ్డకును
పాలు కుడిపె కడు - జాలిచూపుతో.

పుట్టెడు దుఃఖము - పుక్కిట బట్టుచు
పుత్రున కెన్నో - బుద్ధులు గఱపి
అన్నిలోకములు - తన్ను మెచ్చగా
ఆ గో వరిగెను - ఆ పులి కడకు.

సత్యము తప్పక - చావుకోసమై
వచ్చిన ఆవును - మెచ్చి యా పులి
చంపక విడిచెను - సత్యవంతులకు
సర్వశుభమ్ములు - జయమ్ములు కలుగు.

[ ఆంధ్ర సాహిత్య వాచకము - మూడవ తరగతి ]

ఈ క్రింది మాటలకు అర్థాలు వ్రాయండి :

3.2.1 దాపు (2)

3.2.2 పశువులు (2)

3.2.3 చెచ్చెర (2)

3.2.4 బీతి (2)

3.2.5 అమితాగ్రహమున (2)
**[20]**

**40 marks**

**Total: 100 marks**

IEB Copyright © 2016